ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

బులెటిన్ నెం. XXXV/75/2024

రాష్ట్ర రైతాంగానికి

వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 17.09.2024 (బుధవారం) నుండి 22.09.2024 (ఆదివారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 28.6 నుండి 33.3 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20.8 నుండి 27 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 26.1 నుండి 36.2 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20.8 నుండి 25.6 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**హెచ్చరిక**

నాలుగోవ రోజు : రాష్ట్రం లోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడ జిల్లాలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులు (30-40 కి.మీ.) కురిసే అవకాశం ఉంది.

ఇదోవ రోజు : రాష్ట్రం లోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి మరియు మహబూబ్‌నగర్ జిల్లాలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలులు (30-40 కి.మీ.) కురిసే అవకాశం ఉంది.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- **వర్షాధార పంటలలో ఎకరాకు 20-25కిలోల యూరియా మరియు 10-15కిలోల పొటాషియం ఎరువులను పైపాటుగా వర్షాలు ఆగిన తరువాత ఆదించడం ద్వారా అధిక తేమ వలన పంటకు కలిగిన ఒత్తిడిని కొంత వరకు తగ్గించవచ్చు.**
- **ఆలస్యంగా విత్తిన వర్షాధార పంటలలో అవసరాన్ని బట్టి అంతరకృషి చేసుకోవాలి.**

**వరి**

- ఆలస్యంగా నాట్లు వేసిన ప్రాంతాలలో, ముందస్తు చర్య నివారణ భాగంగా ఎకరానికి 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3 సిజి గుళికలను నాటిన 10 నుండి 15 రోజుల మధ్య వేసుకోవడం ద్వారా కాండం తొలుచు పురుగు నివారించుకోవచ్చును.

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో కాండంతొలుచు పురుగు నివారణకు పిలకలు లేదా దుబ్బు చేసే దశలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకి 10 కిలోల చొప్పున వేసిన రైతులు, పొట్ట దశలో 0.3 మి. లీ. క్లోరాంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. టెట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు
  - నత్రజని ఎరువులను వేయడం తాత్కాలికంగా వాయిదా  వేయాలి మరియు పొలం నుండి నీటిని తీసివేయాలి.
  - ప్లాంటోమైసిన్ 0.2గ్రా. + కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రా. లేదా అగ్రిమైసిన్ 0.4గ్రా. + కాపర్ఆక్సి క్లోరైడ్ 3గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో ఆకుముడత గమనించడమైనది.  నివారణకు, 2 గ్రా. కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ లేదా 0.1మి.లీ. ఫ్లూబెండమైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో అగ్గి తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు ట్రైసైక్లాజోల్ 0.6 గ్రా. లేదా ఐసోప్రొథైయోలిన్ 1.5 మీ.లీ. లేదా కాసుగామైసిన్ 2.5 మీ.లీ. లేదా ట్రైసైక్లోజోల్ + మ్యాంకోజేబ్ మిశ్రమ మందు 2.5గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో జింక్ దాతువు లోపం గమనించడమైనది.  నివారణకు 2గ్రా. జింక్ సల్ఫేట్ మందును లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో సుడిదోమ ఆశించుటకు అనుకూలం.  ఉదృతి తక్కువగా ఉన్నప్పుడు నివారణకు, ఎసిఫేట్ @ 1.5గ్రా. లేదా డైనోటేఫ్యూరాన్ @ 0.4గ్రా. మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో పాము పొడతెగులు ఆశించుటకు అనుకూలం.  నివారణకు 2 మి.లీ. హెక్సాకొనజోల్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ లేదా 0.4 గ్రా. టెబుకోనజోల్ + ట్రైఫ్లోక్సీస్ట్రోబిన్ 75 డబ్ల్యు జి మందును లీటరు నీటికి కలిపి కాండం మొదలు తడిచేలా పిచికారి చేయాలి.

**ప్రత్తి**

- ప్రస్తుతం కురిసిన వర్షాలను ఉపయోగించుకొని వర్షాధార ప్రత్తి పంటలో మూడవ దఫా  మరియు నాల్గవ దఫా పైపాటు నత్రజని మరియు పొటాషియం ఇచ్చే ఎరువులను 60 మరియు 80 రోజుల తరువాత పంటకు అందించాలి.
- ఆలస్యంగా విత్తిన వర్షాధార పంటలలో ఆఖరి అంతర కృషి తరువాత గొడ్డుచాలు వేసుకోవాలి.
- ప్రస్తుతం కురిసిన వర్షాల వలన కొన్ని ప్రాంతాలలో వడలు తెలుగు గమనించడమైనది.  నివారణకు, మురుగు నీటిని తీసివేయడంతో పాటు పైపాటుగా 13-0-45 @ 10గ్రా. లీటరు నీటికి కలిపి 2-

3రోజుల వ్యవధిలో పిచికారితో పాటు 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళ చుట్టూ నేల తడిచేలా పోయాలి.

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో పచ్చదోమ మరియు తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు పురుగుల ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 5 మి.లీ. 1500 పిపియం వేపనూనె, పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు నివారణకు 2 మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.2 గ్రా. ఎసిటామిప్రిడ్ లేదా 0.3గ్రా. ఫ్లునికామిడ్ లేదా 0.75మి.లీ. సల్ఫాక్సాఫ్లోర్ మందును 5మి.లీ. 1500 పిపియం వేపనూనెతో పటు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో పిండినల్లి గమనించడమైనది. నివారణకు
    - పొలం చుట్టు ఉన్న కలుపు మొక్కలను నివారించాలి
    - 3 మి.లీ. ప్రోఫెనోఫాస్ లేదా 2గ్రా. ఎసిఫేట్ + 1మి.లీ. ట్రైటాన్ లేదా సోడోవిట్ లేదా 0.5 to 1.0 గ్రా. సర్ఫ్ మందును లీటరు నీటికి కలిపి మొక్క పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేయాలి.
- కొన్ని ప్రాంతాలలో ప్రత్తి పంటలో కాయకుళ్ళు గమనించడమైనది. నివారణకు 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా 1మి.లీ. క్రెసాక్సి మిథైల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో ప్రత్తిలో గులాబి రంగు పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు
    - పొలం గట్లమీద ఉన్న వయ్యారి భామ కాలిపు నివారించాలి
    - ఎకరాకు 8-10 లింగాకర్షక బుట్టలను అమర్చుట ద్వారా సామూహికంగా రెక్కల పురుగులు బంధించడం లేదా ఎకరాకు 4 లిగాకర్షక బుట్టలను అమర్చి వరుసగా 2-3రోజులలో బుట్టకు 7-8 రెక్కల పురుగులు గమనించినట్లయితే నివారణ చర్యలు చేపట్టాలి.
    - నివారణకు 2మి.లీ. ప్రోఫెనోఫాస్ లేదా 2.5మి.లీ. క్లోర్ పైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
    - ఈ పురుగు నివారణకు మందుల పిచికారి ఉదయం 10 గంటల లోపు గాని లేదా సాయంత్రం 4గంటల తరువాత చేసుకోవాలి.
- ప్రత్తిలో టొబాకోస్ట్రీక్ వైరస్ తెగులు గమనించడమైనది. నివారణకు,
    - గట్ల వెంబడి ఉండే వయ్యారిభామ కలుపు మొక్కలను పూతకు రాకముందే పీకి తగులబెట్టాలి.
    - తామర పురుగులను అరికట్టడం వల్ల ఈ వ్యాధి వ్యాప్తిని కొంత మేరకు నివారించవచ్చు.
    - తామర పురుగుల నివారణకు 5మి.లీ. 1500పిపియం వేపనూనె + 2మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.2గ్రా. ఎసిటామిప్రిడ్ మందును వారం వ్యవధిలో రెండుసార్లు మార్చి మార్చి మొక్కల మొదళ్ళు తడిచేలా పిచికారి చేయాలి.

**మొక్కజొన్న**

- ప్రస్తుతం కురిసిన అధిక వర్షాలకు మొక్కజొన్నలో కాండం కుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 1 గ్రా. కార్బండజిమ్ లేదా 3 గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళు తడిచేటట్లు పోయాలి.
- మొక్కజొన్నలో కత్తెర పురుగు గమనించడమైనది. నివారణకు 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకు సుడుల లోపల తడిచేలా పిచికారి చేయాలి.

**సోయాచిక్కుడు**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు సోయాచిక్కుడులో అంత్రాక్నోస్ ఆకుమచ్చ మరియు కాయ తెగుళ్ళ ఆశించుటకు అనుకూలం. నివారణకు 1.0మి.లీ. ప్రోపికోనజోల్ లేదా 2.5గ్రా. టెబుకొనజోల్ + సల్ఫర్ లేదా 1.5గ్రా. పైరక్లోస్ట్రోబిన్ + ఇపక్సికొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- సోయాచిక్కుడులో కాండం కుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ లేదా 1గ్రా. కార్బండజిమ్ మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్లు మందును పోయాలి.

**పేరుశనగ**

- పేరుశనగలో టిక్కాఆకుమచ్చ తెగులు గమనించడమైనది. నివారణకు 1.0 మి.లీ. టేబ్యుకోనజోల్ లేదా 2 గ్రా. క్లోరోథాలోనిల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**మిరప**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో కొమ్మ ఎండు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా 2.5 గ్రా. మ్యాంకోజేట్ లేదా 1మి.లీ. ప్రోపికొనజోల్ లేదా 2గ్రా. కాప్టాన్ + హెక్సాకొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో ఎండుతెగులు/పేరుకుళ్ళు గమనించడమైనది. నివారణకు 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా 1గ్రా. కార్బండజిమ్ మందును లీటరు నీటికి కలిపి నేల తడిచేలా మొక్కల మొదళ్ళ చుట్టూ పోయాలి.

**టమాట**

- టమాట నారుమళ్ళలో నారు కుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి ఐదు రోజుల వ్యవధిలో రెండు సార్లు నేల పూర్తిగా తడిచేటట్లు మొక్కల మొదళ్ళ చుట్టూ పోయాలి.

**వంగ**

- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు గమనించడమైనది. నివారణకు,
  - పురుగు సోకిన కొమ్మలను త్రుంచి నాశనం చేయాలి.

- 2 మి.లీ. ప్రోఫెనోఫాస్ లేదా 0.4 గ్రా. ఇమమెక్టిన్ బెంజోయేట్ మందును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**పసుపు**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పసుపులో దుంప, వేరుకుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 2గ్రా. కాప్టాన్ లేదా 3గ్రా. కాపర్ఆక్సీక్లోరైడ్ మందును మొక్కల మొదళ్ళు తడిచేలా పోయాలి.
- దుంప తొలుచు ఈగ ఆశించకుండా ముందు జాగ్రత్త చర్యగా ఎకరాకు 100కిలోల వేప పిండిని మొక్కల మధ్య వేయాలి.

**బత్తాయి**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు బత్తాయిలో గజ్జి తెగులు ఆశించుటకు భాగా అనుకూలం. నివారణకు
  - తెగులు సోకినా కొమ్మలను, ఆకులను కత్తిరించి కాల్చివేయాలి.
  - 30 గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ + 1గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ పది లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి.

**మామిడి**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మామిడిలో ఆకు గూడు పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు 2మి.లీ. క్లోర్ పైరిఫాస్ లేదా 1.5గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి